# २. आतिथ्यम्

## मूलग्रन्थ : - श्रीमद्रामायणम्

## कविः- महर्षिः वेदव्यासः

**कविपरिचयः** व्यासं वसिष्ठनप्तारं शक्तेः पौत्रमकल्मषम्।
पराशरात्मजं वन्दे शुकतातं तपोनिधिम् ॥

# महर्षिः वेदव्यासः



अनेन श्लेकेन भगवतो व्यासस्य वंशःज्ञायते।
ब्रह्मर्षेः वसिष्ठस्य पुत्रः शक्तूनामा महर्षिः।
तस्य पुत्रः पराशरः।पराशरस्य च तनयः व्यासः।
व्यासस्य सुतः महामुनिः शुकः।
सत्यवतीपराशरयोः जातः
एषः कृष्णवर्णत्वेन कृष्णःइति, यमुनायाः दीपे
तस्य जन्म अभवदिति हेतोः द्वैपायनः
कृष्णद्वैपायनः इति नाम्ना कीर्तितः।
सः बदरीवनं गत्वा महाभारतं नाम इतिहासं,
समस्तसृष्टिस्वरूपं ब्रह्मतत्त्वं च बोधयितुम्

अष्टादशपुराणानि च विरचय्य भारतीयसंस्कृतेः
विश्वकल्याण- भावनासम्पन्नत्वमुदघोषयत्।
अत: भारतीया: व्यासमहर्षिं गुरुपदे संस्थाप्य
पूजयन्ति । अपि च व्यसपूर्णिमापर्वदिनं
गुरुपूर्णिमा इति व्यवहारन्ति ।
व्यासकृतेषु पुराणेषु अष्टादशसु भागवतम् इति
पुराणं विशिष्ट स्थानम् अलङ्करोति । भगवतः
श्रीकृष्णस्य चरितमिति कारणात् पुराणमिदं
भागवतमिति व्यवह्नियते। सर्गः प्रतिसर्गः -
मन्वन्तराणि- राजवंशाः अनुवंशाः इति पुराणस्य
पञ्चलक्षणानि विलसन्ति । ते अंशाः भागवते
द्वादशसु स्कन्धेषु वर्णिताः ।

## प्रस्तुतपाठ्यांशः

अयं पाठ्यांशः भागवते नवमस्कन्धे एकविंशात् अध्यायात् स्वीकृतः। अत्र भरतवंशयस्य महाराजस्य रन्तिदेवस्य त्यागगुणमहत्त्वम् अभिवर्णितम् । अतिथिसेवने तस्य परायणत्वं वर्णयति इति हेतोः पाठस्यास्य "आतिथ्यम्" इति नाम सातिकं भवति । अतिथिदेवो भव इत्युपनिषदः वाक्यमनुसृत्य गृहमागते अतिथौ दैवभावनया तं पूजयित्वा सेवेत।

आतिथ्यम् उत्तमो धर्मः । एष एव पाठस्य प्रधानसन्देशः।

# पूर्वकथा

महामुनिः शुकः परीक्षिन्महाराज प्रति भागवतकथाः कथयामास ।राजवंशवर्णनं पुरणलक्षणानामन्यतमं भवति।पूरोः वंशे जातस्य प्रथितयशसः भरतस्य वितथः नाम पुत्रः आसीत्।
तस्य मन्युः नाम महावीरः आजायत।
मगोः आत्मजाः पञ्च आसन् ।
ते च बृहत्क्षत्रः, जयः, महावीर्यः, नरः, गर्गः इति नामभिः प्रसिद्धाः ।तत्र नरनामकस्य राज्ञः पुत्रः संकृतिः। संकृतेः द्वौ पुत्रौ गुरुः रन्तिदेवश्च ।
सुगुणसम्पन्नस्य रन्तिदेवस्य चरितमत्र निबद्धम् ।

# पाठ्यभागसारांश:

राजा रन्तिदेव: दानवशात् निष्किञ्चनो जातः।
सकुटुम्बः सः पातुं जलमपि अप्राप्य
अष्टचत्वारिंशत् दिनानि यापयामास।
एकदा तेन पायसं जलं च प्राप्तम्।
यदा सः भोक्तुकामः तदैव कश्चन द्विजः
अतिथिरूपेण आगच्छत् ।
रन्तिदेवः तमाहृत्य स्वलब्धादन्नात् अर्धभागं
विभज्य तस्मै प्रादात् ।
अनन्तरं क्षुधातः कश्चन वृषलः समागतः।
राजा श्रद्धयान्वितः शिष्टमन्नं तस्मै व्यभजत् ।

तस्मिन् गते कश्चन श्वभिः आगत्य
राजानमन्नमयाचत।
रन्तिदेवः अवशिष्टमन्नं प्रेम्णा तस्मै प्रददौ।
शेषं पानीयमानं पातुमिच्छति तस्मिन् पुल्कसः
आगत्य अशुभस्य मे जलं देहि
इतिसकरुणमवोचत् ।
राजा पानीयं तस्मै दत्तवान् ।
तदा प्रसन्नाः ब्रह्म - विष्णु - महेश्वराः
साक्षात्कृत्य तमाशशंसुः ।
नक्षत्राङ्किताः श्लोकाः कण्ठस्थीकरणीयाः ।
तेषां भावाः अपि पठनीयाः ।

# पाठ्याशः

१.गुरुश्च रन्तिदेवश्चसङ्कृतेःपाण्डुनन्दन।
रन्तिदेवस्य हि यश इहामुत्र च गीयते॥
२.वियद्वित्तस्य ददतो लब्धं लब्धं बुभुक्षतः।
निष्किञ्चनस्य धीरस्य सकुटुम्बस्य सीदतः॥

# కవి పరిచయం

వ్యాసం వసిష్ఠనప్తారం శక్తేః పౌత్రమకల్మషమ్ |
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్ ||

వ్యాసుడు వసిష్ఠుని మునిమనుమడు.
శక్తి మనుమడు. పరాశరుని కుమారుడు.
శకుని తండ్రి. ఆ వ్యాసునికి నమస్కరిస్తున్నాను.
ఈ శ్లోకం ద్వారా భగవానుడైన వ్యాసుని వంశం మనకు తెలుస్తుంది.
వసిష్ఠుని కుమారుడు శక్తి. శక్తి కుమారుడు పరాశరుడు. పరాశరుని కుమారుడు వ్యాసుడు. వ్యాసుని కుమారుడు మహర్షి శుకుడు. సత్యవతీ పరాశరులకు జన్మించిన ఈ వ్యాసుడు నలుపు కృష్ణ రంగు వలన కృష్ణుడని, యమునా నదీ ద్వీపంలో జన్మించడం వలన ద్వైపాయనుడని, దానితో కృష్ణద్వైపాయనుడని పేరు కలిగినది.

ఈతడు బదరీవనానికి వెళ్ళి గొప్ప తపస్సును చేసాడు.
అందువలన ఇతనిని బాదరాయణుడని పండితులు
ప్రశంసించిరి.
ఈతడు వేదవాఙ్మయాన్ని నాలుగు భాగాలుగా విభజించాడు.
అందువలన వేదవ్యాసుడని పేరు కలిగినది.
ఈ మహర్షి వేదధర్మాలను సామాన్య లోకానికి
తెలియజేయడం కోసం మహాభారతమనే ఇతిహాసాన్ని, సమస్త
సృష్టి స్వరూపాన్ని,
బ్రహ్మతత్వాన్ని వివరించడం కోసం అష్టాదశపురాణాలను
రచించి భారతీయ సాహిత్యాన్ని ప్రపంచ శ్రేయస్సును
కోరుకునే దానిగా చేసాడు. అందువలననే భారతీయులు
వ్యాసమహర్షికి గురుస్థానాన్ని కలిగించి పూజించారు.

వ్యాసపౌర్ణిమను గురుపౌర్ణమిగా వ్యవహరిస్తుంటారు.
వ్యాసుడు రచించిన అష్టాదశ పురాణాలలో భాగవత పురాణం విశిష్టమైనది.
భగవానుడైన శ్రీకృష్ణుని చరిత్రను వర్ణించడం వలన ఈ పురాణము భాగవతమని పిలువబడుతున్న ది.
సర్గ, ప్రతిసర్గ, వంశము, మన్వంతరము,వంశానుచరితం అని పురాణము పంచ లక్షణము.
ఆ అంశాలన్నీ భాగవతంలోని 12 స్కంధాలలో వర్ణింపబడ్డాయి.

# పాఠ్యభాగ సారాంశం

శ్రీ శుకుడు పరీక్షిత్ మహారాజుకు రంతిదేవుని కథను చెప్పడం ప్రారంభించాడు. వితథుని కుమారుడు మన్యువు. బృహత్క్షత్రుడు, జయుడు, మహావీర్యుడు, నరుడు, గర్గుడు అని ఆ మన్యువునకు అయిదుగురు కుమారులు. వారిలో నరుని కుమారుడు సంకృతి. ఓ పరీక్షిత్ మహారాజా సంకృతికి గురుడు, రంతిదేవుడు అని ఇరువురు కుమారులు. రంతిదేవిని కీర్తి ఈ లోకంలోను, పరలోకంలోను కూడా గానం చేయబడింది. రంతిదేవుడు భాగ్యవంతుడు. అతడు ఆ ధనమును అనుభవింపక, దానినంతటినీ దానము చేయుటయందాసక్తి గలవాడయ్యెను. దానివలన కొద్దిరోజులలోనే ధనవిహీనుడై కుటుంబంతో సహా దారిద్ర్య బాధను అనుభవించడం ప్రారంభించాడు.

48 రోజులపాటు త్రాగడానికి నీరు కూడా లేక, కుటుంబంతో సహా గొప్ప దుఃఖాన్ని అనుభవించాడు. తరువాత ఉదయాన్నే యవలతోను, నేతితోను చేయబడిన పాయసాన్ని, కొద్దిపాటి నీటిని పొందగలిగాడు. ఆకలితో, దప్పికతో బాధపడుతూ, నీరసంతో కంపిస్తున్న
ఆ రంతిదేవునికుటుంబం దానిని తినుటకు సిద్ధపడుతున్న సమయంలో ఒక బ్రాహ్మణుడు అతిథిగా వచ్చాడు.
గొప్ప భక్తిభావం గల ఆ రంతిదేవుడు అన్ని చోట్ల ఆ విష్ణువునే చూస్తూ, ఆ బ్రాహ్మణుని గౌరవముగా ఆహ్వానించి, భోజనములోని కొంత భాగమును సమర్పించాడు. ఆ బ్రాహ్మణుడు భుజించి వెళ్ళిపోయాడు.

బ్రాహ్మణునకు పంచగా మిగిలిన భాగమును భుజించబోవుచుండగా రాజు వద్దకు మరియొక అతిథి వచ్చెను.
మహారాజు విష్ణువునే స్మరిస్తూ ఆ తక్కువ కులమువానికి భోజనములోని కొంత భాగమును సమర్పించాడు.
శూద్రుడు వెళ్ళిపోగానే మరియొక అతిథి మహారాజు వద్దకు వచ్చాడు.
మహారాజా ఆకలితో బాధపడుతున్న, అనుచరగణం కలిగిన నాకు కొద్దిపాటి భోజనమీయగలవు అని ప్రార్థించాడు.
మహారాజు అతనిపై ఆదరాన్ని ప్రదర్శిస్తూ ఎంతో సంతోషంతో మిగిలిన భాగాన్ని కుక్కల యజమానికి, కుక్కలకు కూడా ఇచ్చి నమస్కరించాడు. తరువాత నీరు మాత్రమే మిగిలింది. అది కూడా ఒకరి దాహాన్ని మాత్రమే తీర్చగలదు.
దానిని త్రాగబోవుచుండగా తక్కువ కులంలో జన్మించినవాడు వచ్చాడు. అమంగళకరుడనైన తనకు నీటిని ఇమ్మని కోరాడు.

అతని దీనములైన, అలసటతో పలికిన మాటలను విన్నాడు మహారాజు. దయతో అమృతంవంటి మాటలను ఇలా పలికాడు. నేను అష్టసిద్ధులతో కూడిన గొప్ప శక్తులను,మోక్షాన్ని కాని కోరుకోనను. కాని ఎల్లప్పుడు జీవుల శరీరము యొక్క లోపలి భాగమునందున్నవాడనై వారి దుఃఖాన్ని నేను అనుభవింపదలచాను. దానివలనవారు దుఃఖము నుండి విముక్తులు కాగలరు. జీవించాలని కోరుకుంటున్న ఈ తక్కువ జాతివానికి ప్రాణకారకమైన నీటిని ఇచ్చుటద్వారా నా ఆకలి, దాహము, శ్రమ, శారీరక బలహీనత, అలసట, శోకము, విషాదము, మోహము అన్నీ కూడానశించినాయి.

ఈ విధంగా ధైర్యవంతుడు, సహజంగా దయాశీలియైన మహారాజు పలికి దాహంతో మరణించబోతున్న ఆ కడజాతి వానికి నీటిని ఇచ్చాడు. కోరుకున్న వారి యొక్క కోరికలను తీర్చగలిగిన ముల్లోకములకు అధిపతులైన దేవతలు, ఆ రంతిదేవునికి విష్ణువుచే కల్పింపబడిన తమ మాయలను తెలియజేసిరి. అనగా ఆయా రూపాలలో వచ్చిన దిక్పాలకులు తమ మాయను వదిలి సహజ స్వరూపాన్ని ప్రదర్శించారు. ఇంద్రియార్థములను వదిలిన, కోరికలను విడిచి పెట్టిన ఆ రంతిదేవుడు, ఆ దేవతలకు నమస్కరించి, పరమపురుషుడైన శ్రీకృష్ణునియందు భక్తితో తన మనస్సును నిలిపెను.

ఓ మహారాజా ! నిశ్చలమైన భక్తితో, భగవంతునియందే మనస్సు లగ్నము చేసినప్పుడు గొప్పదైన మాయ స్వప్నమువలే కరిగిపోవును. ఆ రంతిదేవుని అనుచరులందరూ కూడా రంతిదేవుని సాహచర్యము వలన తమ మనస్సులను, నారాయణునికి అంకితము చేసినవారై యోగులైరి.

1.तस्मै संव्यभजत् सोऽन्नमाहृत्य श्रद्धयान्वितः।
हरिं सर्वत्र संपश्यन् स भुक्त्वा प्रययौ द्विजः।।
భావము : ఆ రంతిదేవుడు అంతటా శ్రీహరిని చూచుచూ శ్రద్ధతో అన్నమును తెచ్చి అతనికి పంచి యిచ్చెను. ఆ బ్రాహ్మణుడు భోజనము చేసి వెళ్ళిపోయెను.

2.पानीयमात्रमुच्छेषं तच्चैकपरितर्पणम्।
पास्यतः पुल्कसोऽभ्यागादपो देशुभाय मे ॥
భావము : రంతిదేవుని వద్ద ఒక్కరికి సరిపడు జలము మాత్రము మిగిలినది. అతడు ఆ జలమునే త్రాగబోవుచుండగా ఒక చండాలుడు వచ్చి "అశుభుడనైన నాకు జలమునిమ్ము" అని పలికెను.

3. *स वै तेभ्यो नमस्कृत्य निस्सङ्गे विगतस्पृहः ।*
वासुदेवे भगवति भक्त्या चक्रे मनः परम् ॥
భావము: లౌకికబంధములు, కోరికలు లేని ఆ రంతిదేవుడు బ్రహ్మాది దేవతలకు నమస్కరించి భగవంతుడైన వాసుదేవుని యందు భక్తితో మనస్సు నిలిపెను.

4. *ईश्वरील्बनं चित्तं कुर्वतोअनन्यरदृड्ड्ढ:।*

माया गुणमयी राजन् ! स्वप्नवत् प्रत्यलीयत ।।

భావము: రాజా ! మనస్సును భగవంతునియందు లగ్నము చేయునట్టి, ఇతర ఫలాపేక్ష లేనట్టి రంతిదేవునకు గుణసహితమగు మాయ స్వప్నము వలె తోచెను.

# రంతిదేవుడు

